వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 246
బుధవారం | 03 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## దోమలపై సమరం

నగరంలోని 66 డివిజన్లలో స్పెషల్ డ్రైవ్

8 లో..



# ఆశలు గల్లంతు

### పారాచూట్ అభ్యర్థికే కాంగ్రెస్ టికెట్
### హస్తం పార్టీలో ముసలం
### ఆశావహులకు ఇతర పార్టీల గాలం
### సహకరిస్తారా..చెయ్యిస్తారా అన్న అనుమానాలు

హస్తం పార్టీలో ముసలం మొదలైంది. పార్టీకోసం కష్టపడిన వారు సైడైపోతున్నారు. నమ్ముకున్న పార్టే నట్టేట ముంచిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు కనీస గుర్తింపు లేదంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్షంలో ఉన్న సమయంలో అధికార బీఆర్ఎస్ పార్టీ దురాగతాలకు ఎంతో మంది బలయ్యారు. ఆ పార్టీకి, నాయకులకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై అక్రమంగా పోలీస్ కేసులు పెట్టించి లాఠీ దెబ్బలు తినిపించారు. ప్రజల్లో కనీస గుర్తింపు లేకుండా చేశారు. వీటన్నింటినీ పదేళ్లు తట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసిన వారికి నేడు కనీస గుర్తింపు లభించడంలేదంటూ కుమిలిపోతున్నారు. వరంగల్ పార్లమెంట్ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న పలువురు నేతలు తమ ప్రొఫైల్స్ పట్టుకొని గత రెండు, మూడు నెలలుగా ఢిల్లీలోనే మకాం వేసి పార్టీ పెద్దలను కలుస్తూ టికెట్ ఇవ్వాలని అభ్యర్థించినా ప్రయోజనం లేకుండా పోయింది. మా జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం అన్న నేతల ఆశలు గల్లంతు చేస్తూ పారాచూట్ అభ్యర్థి కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను అధిష్ఠానం ఖరారు చేసింది. దీంతో టికెట్‌పై ఆశలు పెట్టుకున్న అసలు కాంగ్రెస్ ఆస్పిరెంట్లు ప్రత్యామ్నాయం కోసం ఆలోచన చేస్తుండగా బీజేపీ, బీఆర్ఎస్ వారికి గాలం వేస్తోంది. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి పి.ప్రావీణ్య

ఎన్నికల కంట్రోల్ రూమ్ ఆకస్మిక తనిఖీ

2లో



## ప్రగతి పథంలో ఓరుగల్లు

గతంలోకంటే పదింతలు అభివృద్ధి చేస్తా | బొడ్రాయి ఉత్సవాల్లో మంత్రి సురేఖ

8లో..

## కాజీపేట జంక్షన్ ఉనికిని కాపాడాలి

క్రూ రైల్ లింకుల తరలింపును అడ్డుకోవాలి

రాజకీయ పార్టీలు స్పందించాలని

కాజీపేట జంక్షన్ పరిరక్షణ సమితి విన్నపం




8లో